RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 బుధవారం 4 డిసెంబర్ 2024

Digital Edition

## మహా సీఎంపై వీడిన ఉత్కంఠ..



మన సాక్షి గొంతుక డెస్క్ మహారాష్ట్ర నూతన సీఎం అభ్యర్థిపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. సీఎం అభ్యర్థిని మహాయుతి కూటమి ప్రకటించింది. డప్యూటీ సీఎం అభ్యర్థి పేరును కూడా ప్రకటించింది.ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుంచి సీఎంగా ఎవరిని ప్రకటించాలన్న అంశంపై మహాయుతి కూటమి చర్చలు చేస్తూనే వచ్చింది.తాజాగా ఈ చర్చలు ఒక కొలిక్కి వచ్చాయని తెలుస్తోంది. అందరూ ఊహించిన విధంగానే ఫడ్నవీస్. రాష్ట్ర సీఎంగా పగ్గాలు పట్టనున్నారు. ప్రస్తుతం ఆపద్ధర్మ సీఎంగా ఉన్న ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారని సమాచారం. కాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.ఇదిలా ఉంటే డిసెంబర్ 5న మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరగనుంది. ఈసారి కూడా మహారాష్ట్రకు ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉండనున్నారు. వారు షిండే, అజిత్ పవార్‌గా తెలుస్తోంది. బుధవారం జరిగే బీజేపీ శాసనసభాపక్ష నేతల సమావేశంలో సీఎం అభ్యర్థి ఎంపిక జరగనుంది.



## రేవంత్ రెడ్డిని కలిసిన తలసాని

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నేతల తలసాని శ్రీనివాస్ యాదవ్ కలిశారు. తన సోదరుడు కుమార్తె పెళ్లి ఉండటంతో ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రిని కలిసినట్లిగా ఫోటోను విడుదల చేశారు.శుభకార్యానికి ఆహ్వానిచేందుకు వెళ్లారని ఇందులో రాజకీయం లేదని చెబుతున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ వ్యవహారాల్లో అంటీముట్టనట్లుగా ఉన్నట్లుగా మొదటి నుంచి ప్రచారం జరుగుతోంది. మొదట తన కుమారుడికి సికింద్రాబాద్ లేదా మల్కాజిగిరి లోక్ సభ టిక్కెట్ కోసం గట్టిగా ప్రయత్నించిన ఆయన తర్వాత ఇస్తామని చెప్పినా పోటీకి వెనుకడుగు వేశారు. కారణం ఏమిటో తెలియదు కానీ ఆయన పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా పని చేయలేదని చెబుతారు.అటు బీజేపీ ఇటు కాంగ్రెస్ తో ఆయన చర్చలు జరిగాయని అంటున్నారు. మంత్రి పదవి కాకపోయినా కేబినెట్ హోదా ఉన్న పోస్టు ఇచ్చేందుకు కాంగ్రెస్ రెడీ ఉన్నదన్న గుసగుసలు వినిపించాయి. మరో వైపు కిషన్ రెడ్డితోనూ టచ్ లో ఉన్నాడని చెప్పుకున్నారు. కానీ ఎప్పటికప్పుడు పుకార్లుగానే ఉండిపోయాయి కానీ ఆయన బీఆర్ఎస్ లోనే ఉండిపోయారు.



## ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం.. కీలక నిర్ణయాలు ఇవే..?

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీ రాజధాని అమరావతిలో ఈ రోజు ఉదయం ప్రారంభం అయిన ఏపీ కేబినెట్ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. ఈ కేబినెట్ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోమ్ మంత్రి అనిత తో పాటు ఇతర శాఖల మంత్రులు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఇందులో జలవనరుల శాఖలో జీవో 62 అమలుపై చర్చించారు. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం పై చర్చించి.. కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే రాష్ట్రంలో గత ఐదేళ్లలో నిర్మాణం ప్రారంభం కాని గృహాల రద్దు చేసే అంశంపై చర్చించారు. సీఆర్‌డీఏ అథారిటీ ఆమోదించిన 23 అంశాలకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. వీటితో పాటుగా సమీకృత పర్యాటక పాలసీ 2024-29కి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ సంస్మరణ దినంగా పాటించాలని కేబినెట్‌లో నిర్ణయించింది. ఏపీ టెక్స్‌టైల్ గార్మెంట్, ఏపీ మారిటైమ్ పాలసీలకు ఆమోదం తెలిపారు. కాకినాడ పోర్టులో బియ్యం స్మగ్లింగ్‌పై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతిపాదనపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాకినాడ పోర్టు భద్రత సహా తదితర అంశాలపై కేబినెట్‌లో ప్రధానంగా చర్చించారు.

## హరీష్ రావుపై పంజాగుట్టలో కేసు నమోదు



మన సాక్షి గొంతుక డెస్క్ బిఆర్ఎస్ కు షాక్%ూ%మాజీ మంత్రి హరీష్ రావుపై కేసు నమోదు అయింది. మాజీ మంత్రి హరీష్ రావుపై పంజాగుట్ట పీఎస్ లో కేసు నమోదు కావడం జరిగింది. బాచుపల్లికి చెందిన చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో మాజీ మంత్రి హరీష్ రావుపై కేసు నమోదు చేసారు పోలీసులుమాజీ మంత్రి హరీష్ రావుతో పాటు మరికొందరు వ్యక్తులపై కూడా కేసులు పెట్టారు పోలీసులు.టాస్కోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్రావుపై కూడా పంజాగుట్ట పీఎస్ లో కేసు నమోదు కావడం జరిగింది. మాజీ మంత్రి హరీష్ రావు, టాస్కోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్రావుపై 120 (బి), 386, 409, ఐటీ యాక్ట్ 2008 కింద కేసులు నమోదు అయింది. తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారని బాచుపల్లికి చెందిన చక్రధర్ గౌడ్ ఆరోపణలు చేస్తున్నారు. తన ఫోన్ ట్యాప్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్న బాచుపల్లికి చెందిన చక్రధర్ గౌడ్%ూ% పంజాగుట్ట పీఎస్ లో కేసు పెట్టారు. దీంతో మాజీ మంత్రి హరీష్ రావుపై కేసు నమోదు అయింది.



## ముద్రగడ కుమారుడు కి కీలక పదవి..

మన సాక్షి గొంతుక డెస్క్ ముద్రగడ కుమారుడు గిరికి కీలక పదవి ఇచ్చారు జగన్ మోహన్ రెడ్డి. దీంతో మూడు దశాబ్దాల తర్వాత ప్రత్తిపాడు పాలిటిక్స్ లోకి ముద్రగడ కుటుంబం ఎంట్రీ ఇవ్వనుంది.తాజాగా ముద్రగడ కుమారుడు గిరికి ప్రత్తిపాడు పార్టీ బాధ్యతలు అప్పగించిన వైసిపి.. ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది.1994లో ప్రత్తిపాడు నుంచి పోటీ చేసి ఓడిపోయిన ముద్రగడ, అప్పటినుంచి నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు. 1999, 2004 ఎన్నికల్లో కాకినాడ ఎంపీగా, 2009 ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీ చేశారు ముద్రగడ. 1994లో ప్రత్తిపాడు నుంచి పోటీ చేసి ఓడిపోయిన ముద్రగడ, అప్పటినుంచి నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు. ఇక ఇప్పుడు మూడు దశాబ్దాల తర్వాత ప్రత్తిపాడు పాలిటిక్స్ లోకి ముద్రగడ కుటుంబం ఎంట్రీ ఇవ్వనుంది. కాగా మొన్నటి ఎన్నికల్లో వైసీపీ పార్టీలో చేరి.. జగన్ కోసం ప్రచారం చేశారు ముద్రగడ. కానీ పరాభవం తప్పలేదు.

## 150 కోట్లతో సుందరీకరణ పనులు..



మన సాక్షి గొంతుక డెస్క్ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో రైజింగ్ వేడుకలు నిర్వహించారు. ఐమ్యాక్స్ సమీపంలోని హెచ్ఎండీఏ మైదానంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు హాజరయ్యారు.సందర్భంగా పలు కీలక ప్రాజెక్టులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు, రూ.3,500 కోట్లతో రహదారి అభివృద్ధి పనులనకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపులను ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని సీఎం ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధి, 7 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను అందించారు.



## శ్రీకాంతా చారి పోరాట యోధుడు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణల మలిదశ ఉద్యమకారుడు, అమరవీరుడు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు స్పెషల్ ట్వీట్ చేశారు.మంగళవారం శ్రీకాంతా చారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఫోటోను ఆయన షేర్ చేశారు. దీనిపై అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు అని కీర్తించారు.అలాగే కేసీఆర్ అరెస్టును, ఉద్యమ కారులపై ప్రభుత్వ అణిచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా నివాళి అంటూ.. 'జోహార్ శ్రీకాంతాచారి' అని నినదించారు. కాగా, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిగా ఉన్న శ్రీకాంతా చారి 2009లో తెలంగాణ ఉద్యమం తీవ్రంగా కొనసాగుతున్న సమయంలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.

# షాద్ నగర్‌లో ఏడాది ప్రజా పాలన విజయోత్సవాలు

## "పదేళ్లలో సాధించని అభివృద్ధిని, ఏడాదిలో చేసి చూపించాం"

## - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో షాద్ నగర్ ప్రజా పాలన విజయోత్సవాలు అంబరాన్ని అంటాయి. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు, అభివృద్ధి ప్రాజెక్టులు ప్రజల్లో ఆకర్షణ పొందాయి.పారిశుధ్య కార్మికుల కోసం వైద్య ఆరోగ్య శిబిరం:కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా ఉచిత వైద్య పరీక్షలు, హెల్త్ కిట్ల పంపిణీ నిర్వహించారు.పారిశుద్ధ్య కార్మికులతో కలిసి



భోజనం చేసి, వారి సేవలకు సన్మానం చేశారు.మహిళా సంఘాలకు రుణాల మంజూరు:మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, ఆర్థిక సహాయంగా చెక్కులను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.."గడిచిన ఏడాది కాలంలో షాద్ నగర్‌లో జరిగిన మార్పు ప్రజలు గమనించాలి."""పదేళ్లుగా రాష్ట్రంలో కనిపించని అభివృద్ధి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైంది."సమిష్టి కృషితో మరింత అభివృద్ధి సాధించేందుకు కట్టుబడి ఉన్నాం."కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపల్ కమిషనర్,వెంకన్న మున్సిపల్ చైర్మన్ నరేందర్, శ్రీనివాస్, కృష్ణవేణి, స్వరర్ పాషా మహమ్మద్ బాబర్ అలీ ఖాన్, కొంకళ్ళ చెన్నయ్య, అగ్గనూర్ విశ్వం, అగ్గనూర్ బస్వం, రఘు నాయక్,ఇతర ప్రముఖులు: మురళీ మోహన్ (అప్పి), వర్ష గౌడ్, కరుణాకర్, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్,ఈ కార్యక్రమం ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అంకితమైందని మరోసారి నిరూపించింది. అభివృద్ధి, సేవలను ప్రజలకు అందించడంలో సమిష్టి కృషి విజయవంతమవుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. షాద్ నగర్ ప్రజా పాలన విజయోత్సవాలు అందరికీ స్ఫూర్తిగా నిలిచాయి.

# ప్రభుత్వ పాఠశాల స్వీపర్‌కు సొంతంగా

## రూ. 30,000 వేతనం అందజేత



మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన ప్రాథమిక పాఠశాల స్వీపర్ శ్రీనివాస్ గత సంవత్సరం నుండి జీతాలు అందకపోవడంతో, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సొంత డబ్బులతో అతనికి రూ. 30,000 చెల్లించారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నిధులను స్వీపర్ శ్రీనివాస్‌కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే సిబ్బంది తమ సేవలకు సముచిత పారితోషికం పొందడం ప్రతి ఒక్కరి హక్కు అని పేర్కొన్నారు. జీతాలు నిలిచిపోయిన వారికి తమ వంతు సహాయం చేయడం బాధ్యతగా భావించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చిందం నరసింహులు, ప్రభాకర్ రెడ్డి, పార్టీ ప్రెసిడెంట్ జంగల్ నరసింహ, కుమారస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శంకర్‌కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలుపుతూ తన కుటుంబానికి చేసిన సహాయాన్ని మరువలేనిదిగా అభివర్ణించారు.ఈ చర్య ఎమ్మెల్యే శంకర్‌కు ప్రజల మధ్య మరింత విశ్వాసాన్ని, అభిమానం చేకూర్చినదని పలువురు అభిప్రాయపడ్డారు.

# సమాజ సేవే లక్ష్యం:

## షాద్ నగర్ బీఆర్ఎస్ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్



మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో షాద్ నగర్ బీఆర్ఎస్ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్ తన సామాజిక సేవ కార్యక్రమాలను కొనసాగిస్తూ మంగళవారం చటాన్ పల్లి 3వ వార్డు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు సొంత ఖర్చులతో బెల్టులు, టైలు పంపిణీ చేశారు. అలాగే, పాఠశాల ఉపాధ్యాయుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని టేబుల్స్ అందజేశారు.ఈ కార్యక్రమానికి మాజీ సభ్యుల చైర్మన్ చల్లా పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. నందారం అశోక్ యాదవ్ మాట్లాడుతూ, "విద్య మాత్రమే ప్రతి వ్యక్తిని ఉన్నత శిఖరాలకు నడిపించగలదు. సమాజ సేవతో పాటు విద్యా రంగంలో చేయూతనిచ్చే కార్యక్రమాలు చేపట్టడం తనకు వ్యక్తిగత సంతృప్తిని ఇస్తుంది," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ పద్మావతి, కళావతి, అలాగే స్థానిక నాయకులు పేపర్ శివ, మాల మహేష్, బాలాజీ కృష్ణా రెడ్డి, దేవగిరి సంతోష్, శ్రీరామ్, దేవగిరి మహేష్, నాని గౌడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడుతున్న నందారం అశోక్ యాదవ్ కు స్థానికుల ప్రశంసలు లభించాయి.


# పిడిఎస్.యూ నూతన మండల కార్యవర్గం ఎన్నిక



మన సాక్షి గొంతుక న్యూస్/లింగాల గణపురం:పిడిఎస్.యూ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిడిఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి,జిల్లా కార్యదర్శి ఎం రాజులు హాజరయ్యి విద్యారంగ సమస్యలు, వాటి పరిష్కారం,విద్యార్థుల ఉద్యమాలు తదితర అంశాలపై ప్రసంగించారు.అనంతరం పిడిఎస్.యూ మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు బి రమేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా జి.చరణ్,ఉపాధ్యక్షులుగా పి.రాఘవ,కార్యదర్శిగా పి.అభిషేక్,సహాయ కార్యదర్శిగా జె మణికంఠ,కోశాధికారిగా దీపిక, కార్యవర్గ సభ్యులుగా ఎస్ కార్తీక్,బి చందు,కే యాకు,పి.గౌతమి,ఏ హరిణి,ఎం.మహేశ్వరి,ఎం శ్రీవాణి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# శ్రీకాంతచారికి బీఆర్ఎస్ ఘన నివాళులు

## షాద్ నగర్ బీఆర్ఎస్ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్ నటరాజన్



మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లినట్లు షాద్ నగర్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్ నటరాజన్ అన్నారు.శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఆయనకు గులాబీ శ్రేణులు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎం.ఎస్ నటరాజన్ మాట్లాడుతూ, "శ్రీకాంతచారి తన ప్రాణాలను తెలంగాణ ఉద్యమం కోసం అర్పించారు. ఆయన బలిదానం, తెలంగాణ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ మరవలేనిదిగా నిలుస్తుంది. ఆయన ఆత్మధైర్యం, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది," అన్నారు.అలాగే, శ్రీకాంతచారి అమరత్వం గురించి మాట్లాడుతూ, "కేసీఆర్ అరెస్ట్, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దమనకాండ చూసి తట్టుకోలేక పోయిన శ్రీకాంతచారి అగ్నికి అహుతి అయ్యారు," అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, గుండు ఆశోక్, శరత్ కృష్ణ, సందీప్ సింగ్, బీఆర్ఎస్వి నాయకులు శీలం శ్రీకాంత్, తమకొండ రాజశేఖర్, హనుమంతు, నార్ల శ్రీనివాస్, సత్యం ముదిరాజ్, శేఖర్, సంజు నాయక్, ప్రవీణ్, శివ, నవీన్, తేజ యాదవ్, సాయి తేజ, శివ నాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరామ్మ రాజ్యంలో మహిళా అభ్యున్నతికి పెద్దపీట..

## మహిళా ఆర్థికభివృద్ధికి ఈ పథకం గొప్ప అవకాశం..

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరోషాద్ నగర్ పట్టణం పటేల్ రోడ్డులో అక్షయ ఫాన్సీ స్టోర్ అండ్ బ్యాగ్ షాప్ ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ, "ఇందిరా మహిళ శక్తి యూనిట్" లో భాగంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం చేపట్టిన పథకం గొప్ప అవకాశంగా నిలుస్తుందని అన్నారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం గురించి వివరించారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం అందించడం, రూ. 500లకే వంట గ్యాస్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాలలు జాతీయ స్థాయిలో పెద్ద విజయంగా కొనసాగుతున్నాయని చెప్పారు.తెలంగాణ రాష్ట్రం మౌలిక వసతుల కల్పనలో ఆదర్శంగా నిలిచిందని, మహిళల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు ఆ రాష్ట్రంలో గర్వనీయంగా నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధ్యేయం ప్రజాక్షేమం.. లక్ష్యం ప్రగతి పథం..




**షాద్ నగర్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో 2కే రన్**

**2కే రన్ సందర్భంగా పరుగెత్తిన ఎమ్మెల్యే శంకర్**

**ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ వేడుకలు..**

**విజయవంతంగా ప్రజా విజయోత్సవ సభ - పట్టణ కూడలిపై మానవహారం..**

## నిత్యం ప్రజల్లోనే ఉంటా - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో షాద్ నగర్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ప్రజాసంక్షేమ పథకాలను ప్రకటించి, ప్రజల హక్కుల కోసం సమర్పణతో పనిచేస్తానని తెలిపారు. 2కే రన్ కార్యక్రమం సందర్భంగా మినీ స్టేడియం నుంచి పాత జాతీయ రహదారి మీదుగా, పట్టణ కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, ప్రజలతో నడిచే ప్రజా సంక్షేమం ధ్యేయంగా, ప్రగతి






పథం లక్ష్యంగా ప్రజా విజయోత్సవ సభ నిర్వహించడం ప్రాముఖ్యమన్నారు. ఆయన మాట్లాడిన దానిలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, రుణమాఫీ, వరి ధాన్యానికి బోనస్, ఆరోగ్యశ్రీ మరియు విద్యా విధానాలపై విశేషంగా దృష్టి పెట్టినట్లు తెలిపారు.పాలకుల దృష్టికి ప్రజలు తమ సమస్యలను తీసుకురావాలని, ఎన్నికల హామీలు నెరవేరుస్తామని, మినీ స్టేడియం పనులపై కూడా చురుకుగా పనిచేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.పురపాలక చైర్మన్ కొందూటి నరేందర్, కమిషనర్ వెంకన్న, డాక్టర్ విజయలక్ష్మి, సీఐ విజయ్ కుమార్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, విజయవంతంగా విజయోత్సవ సభలో పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లోని హిందువులకు మద్ధతుగా

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ :బంగ్లాదేశ్ లోని హిందువులపై,దేవాలయాలపై,సాధుసన్యాసులపై మతఛాందస వాదులు చేస్తున్న దాడులు, ఆకృత్యాలు,అగాయిత్యాలు, హత్యలు,అత్యాచారాల వంటి వికృత దాష్టికాలను,దేవాలయాల కూల్చివేత వంటి దౌర్జన్యాలను ఖండిస్తూ.. బంగ్లాదేశ్‌లో హిందువులను సంఘటితం చేస్తున్న సన్యాసి చిన్నయి కృష్ణదాస్ ని అక్రమ అరెస్ట్ చేసి హిందువులపై దాడులను ప్రోత్సహిస్తున్న బంగ్లా ప్రభుత్వానికి వ్యతిరేకంగా.. హిందూ ధర్మ పరిరక్షణ సమితి, జనగామ జిల్లా విభాగం ఆధ్వర్యంలో నేడు బుధవారం రోజున భారీ సంఖ్యలో హిందువులతో హిందూ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు పత్రికా సమావేశంలో ఐఖ్య వేదిక ప్రతినిధులు తెలిపారుజిల్లా కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, కో కన్వీనర్ కృష్ణ జీవన్ బజాజ్, సభ్యులు బెలిగినిమటం శివకుమార్, భావన్ల వెంకటేశ్వర్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ పాల్గొనగా కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నిరసన ర్యాలీలో యావత్ హిందూ సమాజం తప్పకుండా పాల్గొని,బంగ్లాదేశ్ లోని హిందువులకు మద్ధతుగా నిలవాల్సిందిగా కోరారు.తక్షణమే స్వామి చిన్మయ కృష్ణ దాస్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ హిందూ నిరసన ర్యాలీ బుధవారం ఉదయం 10గం"లకు నెహ్రూ పార్క్ నుండి ప్రారంభమై బస్టాండ్ చౌరస్తా వరకు సాగుతుందని,అనంతరం బస్టాండ్ వద్ద వివిధ హిందూ క్షేత్రాలు, సమూహాలు,ఉత్సవ సమితీలు, హిందూ సమాజ ప్రతినిధులు తమ సందేశాన్ని అందిస్తారని సభ్యులు తెలిపారు.భారీ సంఖ్యలో హిందువులు పాల్గొని తమ ఐఖ్యతను చాటిచెప్పాలని పిలుపునిచ్చారు.భావన్ల వెంకటేశ్వర్లు,సిహెచ్ నగేష్ రెడ్డి,బండి కరుణాకర్,చిక్కుడు నగేష్,మధుసూదన్,చంద్రశేఖర్,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



## 6న జిల్లా గౌడ జనహక్కుల పోరాటసమితి సమావేశం

### గౌడ సంఘం మాజీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్



మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి ఈనెల 6న కౌడిపల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నారని పాపన్నపేట గౌడ సంఘం మాజీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇట్టి సమావేశంలో గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం చర్చించనున్నారని, సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు. గౌడ సంఘం పెద్దలు, సభ్యులు ఇట్టి సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు



## ఘనంగా శ్రీకాంతాచారి 15 వ వర్ధంతి కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ గుర్రంపోడు:తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15 వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గుర్రంపోడు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతి రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగులవంచ తిరుపతిరావు కాసోజు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో 2009 నవంబర్ 29 న జరిగిన కేసీఆర్ అరెస్టును సహించలేక హైదరాబాదు ఎల్బీనగర్ నందు తన ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుని మృత్యువుతో పోరాడి డిసెంబర్ 3 వ తేదీన ఆత్మ బలిదానం చేసిన తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి అని శ్రీకాంతాచారి ఆత్మ బలిదానం చేసిన దృశ్యాలు నేటికీ తెలంగాణ ప్రజల గుండెల్లో జై తెలంగాణ నినాదాలు రగిలిస్తూనే ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి,షేక్ సిరాజ్,కామల్ల రాములు,వేముల యాదయ్య, కూనూరు సైదిరెడ్డి,ఆవుల కృష్ణ, వనమాల మహేందర్,వెలుగు శంకర్,మేడి లింగయ్య,బిక్షపతి, గణేష్,మల్లయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి:

### మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/శంకర్‌పల్లి:ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, చేవెళ్ల డిప్యూటీ డిఎంహెచ్ వో నాగేంద్ర బాబు, వైద్యాధికారి రేవతి రెడ్డి, ఏంఎల్ హెచ్ పి డా. ప్రియ, డా. ప్రశాంతి, డా. అనూష, వైద్య సిబ్బంది పుష్పలత, నాగరాజు, మన్సూర్, బలరాం, సుదర్శన్ రెడ్డి, సిహెచ్ఓ సంతోష పాల్గొన్నారు.

## 2 కే రన్ లో పాల్గొన్న

## మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా మంగళవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో 2 కె రన్ నిర్వహించారు. 2 కె రన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఇంద్రారెడ్డి చౌరస్తా నుండి బీడియల్ చౌరస్తా వరకు 2 కె రన్ కార్యక్రమం జరిగింది. విద్యార్థులతో కలిసి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ప్రజాపాలన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పట్టణ పరిధిలో ఉన్న పలు వార్డులలోని ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా.. చెత్త బండిలోనే వేయాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు. వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఆటో యూనియన్ సమస్యలను పరిష్కరించండి.

**తమ సమస్యలకు పరిష్కారం లభించకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం.**

**తెలంగాణ ఆటో %ు% ట్యాక్సీ డ్రైవర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నంద కిషోర్**

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేసిన**

**తెలంగాణ ఆటో %ు% ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ ఐకాస ప్రతినిధులు**



మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో ఆధ్వర్యంలో ఆటో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసితెలంగాణ ఆటో %ు% ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ ఐకాస ప్రతినిధులు యం.డి హాబీబ్ బి.యం.యస్ , ఎ.రవి యన్.టి.ఎ.డి.యు, పల్లెర్ల రవి టి.ఆర్.టి.ఎ.కె.టి.యు లు కలసిఅందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఆటో %ు% ట్యాక్సీ డ్రైవర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నంద కిషోర్,ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ మజ్దూర్ మహాసంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి రవి శంకర్,గత 9 నెలల క్రితం ఆటో సంఘాలతో జరిగిన చర్చల్లో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను మరిచిన ప్రభుత్వం ఇప్పటికీ సానుకూల నిర్ణయాలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లు ఉపాధి కొరకు అవలంబించాల్సిన చర్యలపైనా, అక్రమంగా నడుస్తున్న ఓలా, ఊబర్, రాపిడో వంటి సంస్థల పై నిషేధం విధించాలన్న డిమాండ్‌లను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ప్రధానమైన డిమాండ్లను చని పోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలి.రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వార్షిక రూ. 12,000 అందించాలి.ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమాన్ని వేగవంతం చేయాలని వినతిపత్రంలోను అంశాలను వివరించారు. దానికి సానుకూలంగా స్పందించి ఆటో యూనియన్ కు న్యాయం చేయడంలో కొంత జాప్యం జరగవచ్చని, త్వరలోనే అన్ని ఆటో మరియు ప్రైవేట్ రవాణా సంఘాలతో చర్చలు నిర్వహించి సమగ్రమైన న్యాయం చేకూరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఆ ప్రతినిధుల్లో ఎం.డి. హాబీబ్ (బీ.యం.ఎస్), ఎ. రవి (ఎన్.టి.ఎ.డి.యు), పల్లెర్ల రవి (టి.ఆర్.టి.ఎ.కె.టి.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్ పాల్గొన్నారు ప్రముఖంగా ఉన్నారు.అదే విధంగా డిసెంబర్ నెలలో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకపోతే,ముఖ్యమంత్రి రేవంత్ ఇంటిని ముట్టడిస్తామని ఆటో సంఘాలు హెచ్చరించాయి.

# ఆదిభట్ల మున్సిపాలిటీలో ప్రజాపాలన విజయోత్సవాలు

### -అర్బన్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఆదిభట్ల మున్సిపాలిటీ మర్రి నిరంజన్ రెడ్డి






మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల:రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళపల్లి చౌరస్తా నుండి పాదయాత్రగా బయలుదేరి మంగళపల్లిలో పరిశుభ్రత పై అవగాహన కల్పించి ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు, అనంతరం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ 21 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు.రంగారెడ్డి జిల్లాలో సుమారుగా 18 వేల రుణాలు మాఫీ కాలేదు.అందులో నిన్నటి వరకు 12000 వేల రుణాలు మాఫీ అయ్యాయని మిగతా రుణాలు కూడా అతి త్వరలో సంపూర్ణ రుణమాఫీ అవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి ప్రజా అవసరాలకు అనుగుణంగా మండలాల వారిగా 213 అంబులెన్సను అందుబాటులో ఉంచారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల వైద్యం కోసం ఆరోగ్యశ్రీ తీసుకువస్తే ప్రజా పాలనలో వైద్య ఖర్చులను ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్,500 రూపాయలకే సిలిండర్,త్వరలో ఇందిరమ్మ ఇళ్లను అదేవిధంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని గుర్తు చేశారు.ప్రజలందరూ కూడా వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు.అదేవిధంగా అత్యవసరమైన వారికి ఎల్ ఓ సి అందించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్ కృష్ణంరాజు, స్థానిక నాయకులు కొప్పు జంగయ్య, కీలు కత్తి భాస్కర్ గౌడ్, కీలు కత్తి అశోక్ గౌడ్ ,చనమోని రమేష్ ముదిరాజ్ , మరియు మంగళపల్లి గ్రామ ప్రజలు ,వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్లో హార్స్ డయాసిస్ పోటీలు

### అద్భుతంగా ఆకట్టుకున్న విద్యార్థులు






మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో, శంషాబాద్ మున్సిపాలిటీ లోని : ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన హార్స్ డయాసిస్ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభతో అద్భుతంగా ఆకట్టుకున్నారు. విద్యార్థుల క్రీడా నైపుణ్యాలు చూసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ బి. ఆనంద్ విద్యతో పాటు క్రీడల ప్రాధాన్యతను ప్రత్యేకంగా వివరించారు.ఫాదర్ ఆనంద్ విద్యార్థులు ప్రతిభను అభినందిస్తూ, వారి కృషి పాఠశాల నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తోందని కొనియాడారు.ఈ కార్యక్రమానికి డివైడెడ్ ఫాదర్ వై. బాలశౌరి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో కీర్తి ప్రతిష్టలు సాధించాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ బి. ఆనంద్, క్రీడాకారుల అభివృద్ధి కోసం అనేక సదుపాయాలు అందుబాటులోకి తెస్తున్నందుకు ప్రత్యేకంగా ప్రశంసలందుకున్నారు.విద్యార్థులలో నైపుణ్యాలను మెరుగుపరచడంలో క్రీడలు కీలకమైన పాత్ర పోషిస్తాయని స్పష్టమైంది. ఇది శారీరక ఆరోగ్యం, సామాజిక సంబంధాల మెరుగుదలతో పాటు, జీవిత నైపుణ్యాలను పెంపొందిస్తుందని పాఠశాల ప్రతినిధులు పేర్కొన్నారు.విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలు కీలకమని పాఠశాల యాజమాన్యం అభిప్రాయపడింది. అవి విద్యార్థులలో ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవడానికి దోహదం చేస్తాయని వారు అన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం




మన సాక్షి గొంతుక నవంబర్ 3 (గంగారం ) గంగారం మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, ప్రేమున్మాద , వరకట్నపు దాడులు మహిళలపై అత్యాచారాలు సంబంధించిన విషయాలపై గంగారం మండల కేంద్రంలో మహిళలతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊకే పద్మ మాట్లాడుతూ సమాజంలో రోజుకు ఏదో ఒక మూలన మహిళలపై దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో మహిళలకు కనీస రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అన్నారు. మహిళలకు చట్టబద్ధంగా అనేక హక్కులు ఉన్నప్పటికీ వాటిని అమలు పరచడంలో చోద్యం చేస్తున్నారని నిర్భయ,గృహహింస, పోస్కో చట్టాలను అమలుపరచడంలో మహిళలకు అన్యాయం జరుగుతుందని వారు అన్నారు. ప్రగతిశీల పోరాటాల ద్వారానే మహిళలకు న్యాయం జరుగుతుందని ప్రగతిశీల మహిళా సంఘం నిర్వహించే పటాలలో మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో ఈరోజు గంగారం టౌన్ నూతన కార్యవర్గాన్ని 9 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వజ్జ సమ్మక్క ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గంగారం మాజీ ఎంపిటిసి చింత రమా, సుభద్ర, నర్సక్క, జయసుధ, సమ్మక్క, రాధిక, రమ, కరుణ, రజిత, బుచ్చమ్మ, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సిబ్బందికి పి.పి.ఇ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతి నిధి నాగార్జున సాగర్ నియోజకవర్గం

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ లొ హలియ పురపాలక సంఘం కార్యాలయం నందు ప్రజా పాలన వారోత్సవాల సందర్భంగా పారిశుధ్య సిబ్బందికి పి.పి.ఇ కిట్లలను నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నియోజకవర్గం కుందూరు జైవీర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆడ బిడ్డ వివాహానికి అప్పన్న హస్తంగా బిఎన్ఆర్ ట్రస్ట్



### -10వేల రూపాయలు ఆర్థిక సహాయం

### బి ఎన్ ఆర్ ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన పంది కిష్టయ్య సాలమ్మ కుమార్తె పేదింటి ఆడబిడ్డ వివాహానికి బి ఎన్ ఆర్ ట్రస్ట్ అధినేత బిలకంటి శేఖర్ రెడ్డి 10వేల రూపాయలు అందజేసి అప్పన్న హస్తంగా బి.ఎన్.ఆర్ ట్రస్ట్ నిలిచింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి పేద కుటుంబంలో ఏ ఆడబిడ్డ వివాహానికైనా ఏ విధమైన ఆపద వచ్చినా ఎల్లవేళల బి ఎన్ ఆర్ ట్రస్ట్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అయన అన్నారు. ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డికి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బండి ఉమరాణి - అలెగ్జాండర్, ముచ్చర్ల వెంకటరమణ, యంజాల అంజయ్య,పంది సుధాకర్,నూకం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

డిసెంబర్ 3 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ ఎం మండల కేంద్రం వివిధ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బీజేవైఎం ఆధ్వర్యంలోబైక్ ర్యాలీ ఆత్మకూర్ తుక్కాపురం కూరెల్ల కప్రాయపల్లి గ్రామాలలోనిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాత్ర సహ ప్రముఖ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీ కారి కృష్ణ విచ్చేసి మాట్లాడుతూ 2023 ఎన్నికలముందు 6హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా రోజుకో మాట మాట్లాడుకుంటూ పబ్బం గడుపుతున్నారు ఆత్మకూరు మండలానికి గత పాలకులు నేటి పాలకులు పునాదిగాని కాలువని పూర్తిచేయకుండా ఇక్కడ మోసం చేస్తున్నారు ఇక్కడే ప్రజలు స్థానిక ఎన్నికలలో బీజేపీ పార్టీ తరపున ప్రజలు తగిన బుద్ధి చెపుతారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజరాజ్ కాశినాద్, బీజేపీ జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి,బొట్టు అబ్బయ్య,బొట్టు కిష్టయ్య, దయ్యాలా కుమారస్వామి, బండారు సత్తనారాయణ, నాగం సతీరెడ్డి,సైరెడ్డి చంద్రారెడ్డి,పేలా ప్రశాంత్,మేడి సాగర్,సుదగాని శ్రీహరి,లోడి వెంకటేష్,బూడిద నరసింహ, కోలా ప్రవీణ్,యాసా వెంకటరెడ్డి,సాయి,మధు పవన్ తదితరులు పాల్గొన్నారు,

## రోడ్ల మంజూరు గురించి రాష్ట్ర రోడ్ల

### డెవలప్మెంట్ చైర్మన్ కు వినతి పత్రం అందజేత

#### కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తులేకలాన్ , పెద్ద తుండ్ల, పలు గ్రామాలకు రోడ్ల మంజూరు కోసం రాష్ట్ర రోడ్ల డెవలప్మెంట్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి, రోడ్లు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తు శశాంక్ రెడ్డి, దోమ సుదర్శన్ రెడ్డి, సామ తిరుమలరెడ్డి, అచ్చన్న శివ, కోడురి మహేష్, జక్కుల బుగ్గయ్య, ఎర్నాగి సాయి, బన్నీ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ మంజూరు కొరకై వినతి

డిసెంబర్ 3 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ యంమండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ లేక మండల ప్రజలు(రోగులు) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య కు వినతి పత్రం అంధేయడం జరిగింది,దీనికి వారు సానుకూలంగా స్పందిస్తూ



అతి త్వరలో నియోజవర్గంలో మొదటిగా ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ నాయకులు కట్టేకోల హన్మంతు,భాషాబోయిన పాపయ్య, మామిడి మోహన్ రెడ్డి,బత్తిని ఉప్పలయ్య,ఎద్దు వెంకన్న,తవిటీ వెంకటేశ్వర్లు, కానుకుంట్ల యాదగిరి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్ గౌడ్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధానకార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,నాతి రాము,దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు,

# పరువు హత్య ను ఖండిస్తూ కెవిపిఎస్

## రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్

-ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు, రాజకీయ నాయకులు, పాల్గొనాలని పిలుపు

ముఖ్య అతిథిగా పాల్గొంటున్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు

కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి. సామెల్

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోలు గ్రామానికి చెందిన కొంగర నాగమణి పరువు హత్య పై కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.సామెల్ పిలుపునిచ్చారు. కుల దురహంకారం అనే వంటి పొగరుతో తోడబుట్టిన అక్క అని మర్చిపోయి చివరికి పోలీస్ కానిస్టేబుల్ అనే విషయం కూడా మర్చిపోయి చంపడం తప్ప వేరే మార్గం లేదని పథకం ప్రకారం వేట కొడవలితో నరికి చంపిన దుండగుల పైన చర్యలు తీసుకోవాలని, మహిళలపై జరిగే కుల దూరహంకార హత్యలను భవిష్యత్తులో ఎవరు ప్రోత్సహించకుండా ఉండాలంటే ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లను ప్రారంభించి నిందితులను కఠినంగా శిక్ష పడేలా చేస్తే తప్ప ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయలేమని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలను అమలు చేయకపోతే ఈ ప్రాంతంలో ఇంకా హత్యలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు యం. ఆనందు, డి.గణేష్, పి.విగ్నేష్, బి.రవి, యం. చరణ్ యం.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఇబ్రహీం పట్నం నియోజకవర్గం అంతర్గత

## రహదారులఅభివృద్ధి పనులకు 120 కోట్లు మంజూరు



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో భాగంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ %డ% అర్బన్ డవలప్ మెంట్ మరియు హైదరాబాద్ రోడ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ శాఖల ద్వారా అంతర్గత రహదారుల పనులకు 120 కోట్ల రూపాయలను సీఎం రేవంత్ రెడ్డి నుండి నియోజక వర్గానికి మంజూరి చేయించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఇబ్రహీంపట్నం చౌరస్తా నుండి ఆక్టోపస్ వరకు రోడ్డు నిర్మాణ పనులకు 60 కోట్లు. వనస్థలి పురం సాహెబ్ నగర్ రోడ్డు నుండి హయత్ నగర్ వరకు రోడ్డు నిర్మాణ పనులకు 16 కోట్లు. ఇంజాపూర్ నాగార్జున సాగర్ రోడ్డు నుండి తొర్రూర్ వరకు రోడ్డు నిర్మాణ పనులకు 24 కోట్లు. ఇంజాపూర్ హయత్ నగర్ నుండి మునుగనూర్ వరకు రోడ్డు నిర్మాణ పనులకు 20 కోట్లు. మొత్తం 120 కోట్లరూపాయలతో అభివృద్ధి పనులకు మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా శిలాఫలకం వేయనున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం నియోజక వర్గ ప్రజలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పై హర్షం వ్యక్తం చేశారు.

## మహా యజ్ఞానికి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు

### నిర్వహించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



### మన సాక్షి గొంతుక ప్రతినిధి /గుర్రంపోడు:

గుర్రంపోడు మండలం తేనెపల్లి గ్రామంలో మంగళవారం శ్రీ ఆంజనేయ స్వామిమహా యజ్ఞం వడిత్య నాగరాజు గురుస్వామి తేనెపల్లి గ్రామ స్వాములు,గ్రామస్తుల సహకారంతో ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి పాల్గొని అంజనేయ స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి యజ్ఞాన్ని జయరాం గురుస్వామితో కలిసి ప్రారంభించారు.అనంతరం మాజీ ఎంపీపీ చల్లమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రజిత ప్రతాప్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లు,మాజీ ఎంపీపీలు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, మండల నాయకులు,మండల యువ నాయకులు, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం లో అన్న ప్రసాద వితరణ...



చకిలేలా అలివేణి నాగరాజు దంపతులు...ప్రసాద వితరణ లో పాల్గొన్న పనీరాజ్, మణిరాజ్... మన సాక్షి గొంతుక తొర్రూర్ డిసెంబర్ 3:

తొర్రూర్ పట్టణంలోని మహబూబాబాద్ రోడ్ లో గల హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో మాల ధారణ చేసిన స్వాములకు మంగళవారం చకిలేల. అలివేణి నాగరాజు పని రాజ్ మణిరాజ్ ల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయం సన్నిధానంలో అన్న ప్రసాద ము మాల దారులైన అయ్యప్ప స్వాములకు, అందజేశారు.వారికి వారి కుటుంబసభ్యులకు ఆ దేవదేవుడు అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు, ఆశీస్సులు మెండుగా కలగాలనీ అయ్యప్ప స్వాములు దేవస్థానం నిర్వాహకులు . అన్నదాత ల ను అన్నదాత సుఖీభవ అని స్వాములు ముక్తకంఠంతో దీవించినారు.

## ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కి వినతి పత్రం

-ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి సిఐటియు సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:



తెలంగాణ ఆశ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం యాచారం మండల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా సహాయ కారదర్శి పి బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ.. ఆశ వర్కర్ల అందరికీ లెప్రసిస్ సర్వే చేయాలని. జిల్లా అధికారులు చెబుతున్నారు. లెప్రసీస్ సర్వే గురించి ట్రైనింగ్ ప్రారంభించారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, లెప్రసిస్ చేసిన డబ్బులు ఆశ వర్కర్స్ కు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్రంలో 2023లో సగం జిల్లాలకు 2024 మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఆశాలకు చేసిన లెప్రసిస్ సర్వే డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ చెల్లించలేదు. ఇతర జిల్లాలో కూడా ఇలా చూసినట్లయితే రెండు సంవత్సరాల లెబ్రేషన్ సర్వేకు సంబంధించినటువంటి డబ్బులు చెల్లించకుండా ఆశాలతో పని చేయించుకొని ఇప్పటివరకు కాలయాపన చేస్తున్నారు. ప్రభుత్వాలు వెంటనే చెల్లించని యెడల రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి ఆశ వర్కర్స్ ను ఏకం చేసి ఆందోళన, పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు.పై అధికారులు వేధింపులు అరికట్టాలి. ప్రతి నెల ఆశలకు ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలి. ఆశా కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం, 10 లక్షల రూపాయలు వసతి కల్పించాలి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ముక్తా బాయ్ ,స్వరూప, శోభ, అలివేలు, అస్మిత బేగం, లక్ష్మమ్మ, బలమని, గిరిజ, ప్రమీల, శోభారాణి, మమతా, జంగమ్మ, సువర్ణ, గౌన్యా, సైదమ్మ ,యాదమ్మ ,నరసమ్మ, లలిత, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి నివాళులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/పొడిచేడు:



తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు,తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా జనగామ పట్టణం నుండి విశ్వకర్మలు బయలుదేరి వారి తల్లి కాసోజు శంకరమ్మ వారి స్వగ్రామం పొడిచేడులో ఏర్పాటుచేసిన వర్ధంతి సభలో జనగామ జిల్లా విశ్వకర్మ సంఘం తరపున జిల్లా అధ్యక్షులు దీగోజు నరసింహ చారి సారధ్యంలో సంఘ పెద్దలు దీగోజు సాంబయ్య చారి,బత్తోజు సిద్ధిరాములు చారి, చెల్లోజు నవీన్ చారి,మడుపోజు రాములు చారి,మాయోజు కృష్ణమూర్తి చారి,మద్దోజు గంగాభవాని,మహంకాళి పద్మ పాల్గొని శ్రీకాంతాచారి కి ఘన నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆర్డర్ కాపీలు ఉంటేనే అనుమతి అని చెప్తున్న ప్రిన్సిపల్

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:




బారాస ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం జనగామ జిల్లా ఇంచార్జ్ డా.గదరాజు చందు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల మరియు కళాశాలను సందర్శించారు.పర్మిషన్ లేకుండా ఎవరిని లోపలికి అనుమతించకూడదని,కళాశాల ప్రిన్సిపల్ తెలిపినట్లు బారాస నాయకులు తెలిపారు.వారు గట్టిగా ప్రిన్సిపాల్ తో వాదించగా కొంతమంది విద్యార్థులను గేటు దగ్గరికి పంపిస్తే వాళ్లతో మాట్లాడిన సందర్భంలో వారు ఈ సంవత్సరం కాస్మోటిక్ చార్జీలు రాలేదని,చలికాలంలో హీట్ వాటర్ లేక ఇబ్బంది పడుతున్నట్టు అక్కడ ఉన్న విద్యార్థులు తెలిపినట్లు చెప్పారు.జనగామ జిల్లా ఇన్చార్జ్, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గదరాజు చందు,జనగామ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ మసి ఉర్ రెహమాన్,బారాసపట్టణ యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్,మైనార్టీ నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా, జనగామ మండల మైనార్టీ అధ్యక్షులు యాకూబ్,యూత్ నాయకులు వంశీ,నాయకులు కిరణ్,చందు,జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతతో గెజిటెడ్ అధికారులు పనిచేయాలి: శ్రీనివాస రావు

గెజిటెడ్ అధికారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షునిగా చంద్రగిరి శ్రీనివాస్ ఎన్నిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (డిసెంబర్ 3):





గెజిటెడ్ అధికారులు సామాజిక బాధ్యత,ఉద్యమ స్ఫూర్తి తో పని చేయాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కోరారు.సోమవారము సాయంత్రం విజయ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జనగామ జిల్లా మహా సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక జరుపుకొని ప్రమాణ స్వీకారం చేశారు.టీజీఓ కేంద్ర సంఘం కోశాధికారి ఉపేందర్ రెడ్డి,ముదిగొండ చంద్ర శేఖర్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.అధ్యక్షులుగా పంచాయితీ రాజ్ డిఈఈ చంద్రగిరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్ గా పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు డా.డి.సారంగపాణి,మహిళా అధ్యక్షురాలిగా స్వరూప,కార్యదర్శిగా సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ ఎన్.కర్నోలియస్,కోశాధికారి గా పంచాయతీ రాజ్ శాఖ ఏఇ గౌస్ పాష లతో పాటు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాష్ట్రనాయకుడు ఉపేందర్ రెడ్డి నూతన కార్యవర్గం చే ప్రమాణం స్వీకారం చేయించారు.కేంద్ర సంఘ ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కేంద్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులు వృత్తి నిబద్ధత సామాజిక భాధ్యతతో పని చేయాలి అని అన్నారు.ప్రత్యేకించి టీజీఓ సంఘం అధికారులు ఉద్యమ స్ఫూర్తితో ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాలు లక్ష్యాలు ప్రజలకు అందించడంలో పని చేయాలని కోరారు.సంఘం పురోభివృద్ధి గురించి వివరిస్తూ ప్రాతినిధ్యాలతో,నిరంతర కృషితో ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నామని అన్నారు.మొదటి తారీఖు జీతాలు,బదిలీలు,317 జి ఓ సవరణలు చేస్తూ ఉద్యోగులకు కొద్దిగా ఊరట కల్పించామని,త్వరలో పెండింగ్ డిఏ లను,పీఆర్సీ లను సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో టీజీఓ కేంద్ర సంఘ నేతలు జగన్మోహన్ రావు, సత్యనారాయణ,శ్యామ్,రామకృష్ణ గౌడ్,పరమేశ్వర్ రెడ్డి,రాజేష్ కుమార్,కిరణ్ కుమార్,వెంకటేశ్వర రావు టీజీఓ మ్యాగజీన్ ఎడిటర్ అస్నాల శ్రీనివాస్,వివిధ జిల్లాల నేతలు డాక్టర్ రామారావు,ఈగ వెంకట్,రఫీ,అన్వర్,ఖాజా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తమ కార్యవర్గాన్ని ఎలాంటి విభేదాలు తలెత్తకుండా ఏకగ్రీవ ఎన్నిక చేయడం మన సంఘం ఐక్యతకు నిదర్శనం అని ఈ వాతావరణాన్ని కాపాడుతూ సంఘాన్ని బలోపేతం చేస్తామని అన్నారు.టి.జి.ఓ. కొత్త కార్యవర్గం...........తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షునిగా పంచాయతీరాజ్ డి ఇ ఇ చంద్రగిరి శ్రీనివాసు,అసోసియేట్ అధ్యక్షునిగా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ డి సారంగపాణి,ఉపాధ్యక్షులుగా ట్రెజరీ ఏటిఓ జి.రాజేంద్ర కుమార్, నీటిపారుదల శాఖ డిఇ ఎం.శేషగిరి,ఆర్టీవో జీవి శ్రీనివాస్ గౌడ్,వైద్య ఆరోగ్యశాఖ సిహెచ్ఓ పి జయపాల్ రెడ్డి,మిషన్ భగీరథ డి ఇ ఇ కె. సంధ్యారాణి,మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా జిల్లా పంచాయతీ అధికారి స్వరూప జాయింట్ సెక్రటరీలుగా కలెక్టరేట్ ఏఓ ఏ. కే.మన్సూరి,అగ్రికల్చర్ డీఏవో డి. రామారావు నాయక్, పంచాయతీరాజ్ ఎంపీఓ యు. సంపత్ కుమార్,మున్సిపల్ టిటిసి రంగు వీరస్వామి,పంచాయతీరాజ్ ఏఈ బి.శ్రీనివాసులు,మహిళా విభాగం సెక్రెటరీగా వ్యవసాయ శాఖ ఈవో కే.నిర్మల,కోశాధికారిగా పంచాయతీరాజ్ ఏఇఇ మహమ్మద్ గౌస్,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రఘునాథపల్లి విఎఎస్ డాక్టర్ డి అశోక్ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ బి.విజయకుమార్,ఆఫీస్ కార్యదర్శులుగా ఐకాడ్ ఏఇఇ కమలాకర్,పంచాయతీరాజ్ ఎంపిఓ ఏ.వి. మల్లికార్జున్,సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా ఫైనాన్స్ డీఏవో డి చైతన్య,క్రీడల విభాగం కార్యదర్శులుగా ఐకాడీ ఏఈఈ ఎస్ కృష్ణారెడ్డి, విద్యాశాఖ జేఎల్ జి. పోత్రాజు, కార్యవర్గసభ్యులుగా తరిగొప్పుల ఎంఏఓ పి. మనోహిత్ విక్రం రావు, సాంకేతిక విద్యాశాఖ ఇంజనీర్ జే రమేష్, పంచాయతీ రాజ్ ఎం పి ఓ టి. సురేష్ కుమార్, మిషన్ భగీరథ డి ఇ ఇ బి. వేణుగోపాల్, ఘన్పూర్ స్టేషన్ జూనియర్ కళాశాల లెక్చరర్ కే. శ్వేత ఎన్నికయ్యారు.

## విశ్వకర్మ మనుమయ కమిటీ ఆధ్వర్యంలో కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:



తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం యాచారం మండల కేంద్రంలో విశ్వకర్మ మనుమయ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో 2009 నవంబర్ 29న జరిగిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు అరెస్టును సహించలేక హైదరాబాద్ ఎల్బీనగర్ సెంటర్లో తన ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పు అంటించుకొని మృత్యువుతో పోరాడి డిసెంబర్ 3న ఆత్మ బలిదానం చేసిన తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారని, శ్రీకాంతాచారి ఆత్మ బలిదానం చేసుకున్న దృశ్యాలు నేటికీ తెలంగాణ ప్రజల గుండెల్లో జై తెలంగాణ నినాదాలు రగిలిస్తూనే ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ మండల కమిటీ, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ వద్ద తెలంగాణ మలి దశ ఉద్యమానికి ఊపిరి పోసి అమరుడైన కాసోజు శ్రీకాంత్ చారి 15 వ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని యువకులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ వీరుడా నీ త్యాగం వృథా కాలేదు నిన్ను తెలంగాణ గడ్డ ఎప్పటికి మరువలేదు అంటూ జోహార్ శ్రీకాంత్ చారి అంటూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో గ్రామంలోని పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## కొండగట్టు లో సినీ హీరోవరుణ్ తేజ్

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి

మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని మంగళవారం సినీ హీరో వరుణ్ తేజ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంబంతో స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదలు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కోరుకున్న కోరికలు తీర్చే కొండగట్టు ఆంజన్న అని అన్నారు.అంజన్న దయతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలన్నారు.



# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

నిరుపేదలకు అండగా నిలుస్తున్న పోతుల రాములు యాదవ్

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం





నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ పోతుల రాములు యాదవ్ అండగా నిలుస్తున్నారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం , పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గద్ద రాజమ్మ,నర్సింగా లచ్చుమ్మ కుటుంబ సభ్యులను సామాజికవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్ పరామర్శించి నేనున్నానని మనోధైర్యాన్ని ఆ కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూపాయలు5000 ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తానని ఏ ఆపద వచ్చిన తనను సంప్రదించాలని కోరారు. ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడగకుండానే ఆర్థిక సాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు ధన్యవాదాలు తెలియజేశారు . ప్రజలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న పోతుల రాములు యాదవ్ ను గ్రామస్తులు అభినందించారు.నర్సింగ్ ఎల్లేష్, బుడుగె రామచంద్రం, శ్రీపతి అనిల్, మామిడి ఐలయ్య, వస్పరి నర్సింలు ,కొక్కలకొండ లింగయ్య , మంత్రి సిద్ధులు ,దొమ్మా ట వెంకటేశం ,బాల్ నరసయ్య, తదితరులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.